# నినాదం
నిఖార్సైన జర్నలిజం

మంగళవారం 10- 9- 2024 | తెలంగాణ ప్రాంతీయం | పేజీలు : 08


## డబుల్ బెడ్ రూమ్

# ఇండ్ల కోసం దరఖాస్తు

- స్వీకరణలు ఈ నెల 17 వరకు పొడిగింపు
- జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్



**జగిత్యాల, సెప్టెంబర్ 9 (నినాదం న్యూస్):** జిల్లా మున్సిపాలిటీ పరిధిలో నూక పెల్లి డబుల్ బెడ్ రూం ఇండ్లలో లబ్దిదారు లకు పంపిణీ చేయగా మిగిలిన ఇండ్లకు మీ సేవ ద్వారా దర ఖాస్తుల స్వీకరణ ఈ నెల 9 వ తేదీ ముగుస్తుం దని, ఈ సందర్భంలో అప్లికేషన్లు స్వీకరిం చుటకు ఈ నెల 17 వరకు పొడగిం చినట్లు జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. లబ్ధిదారులు కుల ధ్రువీకరణ, ఆదాయ సర్టిఫికెట్లు తెచ్చుకో నుటలో జాప్యం వలన అసలైన లబ్ధిదా రులు నష్టపోకుండా ఉండటం కోసం అప్లికేషన్ల స్వీకరణను గడువు పెంచి నట్లు పేర్కొన్నారు. గతంలో తెలిపిన విధంగా మీ సేవ కేంద్రం ద్వారా నూతన అర్జి దారులు దరఖాస్తు చేసుకొని, డాక్యుమెంట్లు లేని యెడల మీ సేవలో డాక్యుమెంట్లు స్వీకరిం చబడవని తెలిపారు. మీ సేవ కేంద్రంలో అర్జీదారులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా అర్జిలు స్వీక రించవలెనని కలెక్టర్ విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

### దుకాణాలలో చోరికి పాల్పడిన దొంగలను

# త్వరలోనే పట్టుకుంటాం

### రామగుండం పోలీస్ కమిషనర్ ఎం శ్రీనివాస్



**బెల్లంపల్లి సెప్టెంబర్ 9 (నినాదం న్యూస్):** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలోని రామటాకీస్ సమీపంలోని 5దుకాణాల్లో చోరీలకు పాల్పడిన దొంగలను అతిత్వరలోనే పట్టుకుంటామని రామగుండం పోలీస్ కమిషనర్ ఎం శ్రీనివాస్ తెలిపారు. ఆదివారం రాత్రి బెల్లంపల్లిలో ఏర్పాటు చేసిన వివిధ గణేష్ మండపాలను ఆయన స్థానిక పోలీస్ అధికారులతో కలిసి సందర్శించారు. అనంతరం దొంగలు చోరీలకు పాల్పడిన తిలక్ స్టూడియో, పండిత్ మెడికల్ స్టోర్, బాలాజీ ఎలక్ట్రికల్ షాప్, రవీందర్ కిరాణం దుకా ణాలను ఆయన స్వయంగా పరిశీలించారు. సిసి టీవీ ఫుటేజీలలో దొంగల కదలికలపై స్థానిక పోలీస్ అధికారులతో కలిసి పూర్తి ఆరా తీశారు. ఈ సంఘటనలో దుకాణాల యజమానులకు పెద్దగా నష్టం ఏమీ జరగనప్పటికీ, 5దుకాణాల్లో చోరీకి పాల్పడిన ఘటన కావడంతో తమ శాఖ సీరియస్‌గా దర్యాప్తు వేగవంతం చేసిందని తెలిపారు. ఇప్పటికైనా స్థానిక వ్యాపారులు తమ తమ దుకాణా సముదాయాల్లో సిసి కెమెరాలను ఏర్పాటు చేసుకొని దొంగతనాలు జరగకుండా నిరోధించడానికి సహకరించాలని సూచించారు. అదేవిధంగా పట్టణంలోని గణపతి మండపాల నిర్వాహకులు శాంతి యుతంగా నవరాత్రి వేడుకలను జరుపుకొని ప్రశాంత వాతావరణంలో నిమజ్జనం సాగేందుకు పోలీసులకు సహకరించాలని కోరారు. అదేవిధంగా గణేష్ మండపాల వద్ద, నిమజ్జనంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా ప్రత్యేకంగా నిఘా ఏర్పాటు చేయాలని స్థానిక పోలీసు అధికారులకు సూచించారు. సిపి వెంట బెల్లంపల్లి వన్ టౌన్, రూరల్ సిఐలు ఎన్ దేవయ్య, సయ్యద్ అఫ్జలుద్దీన్, ఎస్ ఐ రమేష్ పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## రేకుర్తి ఐ హాస్పిటల్ విస్తరణకు ప్రణాళికలు

# రూపొందించండి

- ఎంపీ లాడ్స్ నుండి నిధులిస్తా : కేంద్ర ఆరోగ్యశాఖతో చర్చిస్తా
- నూతనంగా నిర్మించిన ఔట్ పేషెంట్ బ్లాకును ప్రారంభించిన కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్



**కరీంనగర్, సెప్టెంబర్ 9(నినాదం న్యూస్):** లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో రేకుర్తిలో కంటి ఆసుపత్రి ద్వారా పేదలకు అందిస్తున్న సేవ లు భేష్ అని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అభినం దించారు. లాభాలను ఆశించకుండా 36 ఏళ్లుగా పేదలకు ఉచితంగా ఆపరేషన్లు నిర్వహిస్తూ సేవలందించడం గొప్ప విష యమన్నారు. కరీంనగర్ పార్లమెంట్ పరిధి లోని ప్రజలందరికీ కంటి ఆసుపత్రి సేవలు విస్తరించేలా ప్రణాళికలు రూపొందించాలని కోరారు. కేంద్ర ఆరోగ్యశాఖతో చర్చించి విస్తరణకు అవసరమైన సహాయ సహకా రాలు అందిస్తానని తెలిపారు. దీంతోపాటు ఎంపీ లాడ్స్ నుండి కొంత మేరకు నిధుల ను కంటి ఆసుపత్రికి మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. కరీంనగర్ లోని రేకుర్తిలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కంటి ఆసుపత్రికి సంబంధించి నూతనంగా ఏర్పాటు చేసిన అవుట్ పేషెంట్ వార్డును బండి సంజయ్ ఈరోజు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలోని అన్ని వార్డు లను కలియ దిరిగిన బండి సంజయ్ అక్కడ అందిస్తున్న సేవల వివరాలను అడిగి తెలుసుకున్నారు. 1988లో ప్రారంభమైన ఈ కంటి ఆసుపత్రి ద్వారా ఇప్పటి వరకు దాదాపు 7 లక్షల 50 వేల మందికి అవుట్ పేషెంట్ సేవలందించడంతోపాటు 1 లక్షా 73 వేల మందికి కంటి ఆపరేషన్లు చేశారని, అందులో నయాపైసా తీసుకో కుండా ఏకంగా 90 వేల సర్జరీలు ఉచి తంగా చేశారని లయన్స్ క్లబ్ ఛైర్మన్ కొండా వేణు మూర్తి వివరించారు. ఈ ఆసుపత్రికి లాసిక్ మిషనరీ అవసరం ఉందని, దీనికి 3.5 కోట్ల రూపాయల వ్యయం అవుతుందని, తగిన సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ నా పార్లమెంట్ నియోజకవర్గంలో వలంటీర్‌గా సేవలందిస్తున్న ఏకైక కంటి ఆసుపత్రి ఇదే. వైద్యం పూర్తి వ్యాపారమైన ఆ రోజుల్లో నయా పైసా తీసుకోకుండా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో గ్రామాల్లోకి వెళ్లడం. వారానికి 4సార్లు క్యాంపులు నిర్వహించి రోగులను గుర్తించడమే కాకుండా వారిని ఆసుపత్రికి తీసుకొచ్చి ఉచితంగా సేవలందించడం చాలా గ్రేట్. అంతే గాకుండా సర్జరీ చేయ డం. మందులు, కళ్ల జోళ్లు ఉచితంగా ఇవ్వడం, ఆసుపత్రిలో చేరినప్పటి నుండి డిశ్చార్జ్ అయ్యి ఇంటికి పోయే వరకు భోజనం కూడా పెట్టి పంపించడం మామూ లు విషయం కాదు. వైద్యో నారాయణో హరి... అనే పదానికి నిజమైన నిర్వచనం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ ఐ హాస్పిటల్ నిదర్శనం అని కొనియాడారు. లాసిక్ మిషన్ మాత్రమే కాకుండా కరీం నగర్ పార్లమెంట్ నియోజకవర్గ ప్రజలం దరికీ ఏ కంటికి ఏ సమస్య వచ్చినా సేవ లందించేలా ఆసుపత్రిని పూర్తిస్థాయిలో విస్తరించేలా ప్రణాళికలు రూపొందించాలని కోరారు. ఈ విషయంలో పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఈ కార్య క్రమంలో లయన్స్ క్లబ్ ఛైర్మన్ వేణు మూర్తితోపాటు వైస్ ఛైర్మన్ చిదుర సురేశ్, కార్యదర్శి ప్రకాశ్ హెుల్లా, కోశాధికారి బొమ్మ పవన్ కుమార్, డాక్టర్ మురళీధర్ రావు, కోల అన్నారెడ్డి, ముక్క శరత్ క్రిష్ణ, మ్యాడం శివకాంత్, లంబు సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# శాస్త్రవేత్త అశ్విని లేనిలోటు దేశానికి నష్టం

### దశదినకర్మలో పాల్గొన్న వైరా మాజీ ఎమ్మెల్యేలు - అశ్విని, మోతిలాల్ చిత్రపటానికి ఘనంగా నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యేలు



**కారేపల్లి, సెప్టెంబర్ 09 (నినాదం న్యూస్):** ఇటీవల వరద ముంపు లో ప్రాణాలు వదిలిన భారత యువ శాస్త్రవేత్త డాక్టర్ అశ్విని, తండ్రి మోతిలాల్ కుటుంబాన్ని సోమవారం వైరా మాజీ ఎమ్మెల్యేలు లావు డియా రాములు నాయక్, బాణోత్ చంద్రవతి, బానోత్ మదన్ లాల్‌లు గంగారం తండలోని దశదిన కార్యక్రమంలో పాల్గొని కుటుంబ సభ్యులను పరా మర్శించి ఓదార్చారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ.. ఇక్రిసాట్ లో వ్యవసాయ శాస్త్రవేత్తగా విధులు నిర్వహిస్తున్న గిరిజన బిడ్డ డాక్టర్ అశ్విని చత్తీస్గడ్ రాయపూర్ లో వ్యవసాయ శాస్త్రవేత్తల సదస్సుకు పాల్గొనడానికి వెళ్తున్న క్రమంలో పురుషోత్తమయి గూడెం దగ్గర వరద ముంపులో ప్రాణాలు పోవడం చాలా బాధాకరమని అన్నారు. అశ్విని లాంటి అత్యంత ప్రతిభ, నైపుణ్యం గల శాస్త్రవేత్త, నిపుణులను కోల్పోవడం దేశా నికే నష్టమని అన్నారు. ముందుగా తండ్రి, కూతురు చిత్రపటానికి నివాళులర్పిం చారు. అనంతరం రాములు నాయక్ కొంత ఆర్థిక సాయం అందజే శారు. కుటుంబానికి మద్ద తుగా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అజ్మీర వీరన్న, మాజీ జెడ్పిటిసి జగన్ నాయక్, వాంకుడొత్ నరేష్, గౌసుద్దీన్, జూపల్లి రాము, జాన్ నాయక్, మోహన్, బన్సీ లాల్, నాగేశ్వరరావు పాల్గొన్నారు..

# పార్టీ సిరాయింపులపై హైకోర్టు తీర్పు శుభ పరిణామం

**మునగాల,సెప్టెంబర్ 9 (నినాదం న్యూస్):** తెలంగాణ హైకోర్టు సోమవారం పార్టీ ఫిరాయింపు చేసిన ఎమ్మెల్యేలపై ఇచ్చిన తీర్పు శుభ పరిణామమని మునగాల మండలానికి చెందిన సామాజిక ఉద్యమకారులు డాక్టర్ వేమూరి సత్యనారాయణ అన్నారు. ఈ సందర్భంగా వేమూరి విడుదల చేసిన పత్రికా ప్రకటన ద్వారా మాట్లాడుతూ...గత తొమ్మిది నెలల క్రితం జరిగిన తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలలో ఒక పార్టీ గుర్తుపై గెలిచి మరొక పార్టీలోకి ఫిరాయించిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలని బీఆర్ఎస్ పార్టీ మరియు బిజేపి పార్టీలు హైకోర్టును ఆశ్రయించిన నేపథ్యంలో... తెలంగాణ గౌరవ హైకోర్టు పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలపై నాలుగు వారాలలోగా చర్యలు తీసుకోవాలని తెలంగాణ శాసనసభ స్పీకర్ కార్యాలయం కు ఆదేశాలు ఇవ్వడం, అదే విధంగా స్పీకర్ తగు చర్యలు



సకాలంలో తీసుకోకపోతే ఈ కేసును హైకోర్టు సుమోటాగా తీసుకుని విచారణ చేపడతామ

నడం... అభినందించదగ్గ విషయమని, ప్రజాస్వామ్యంలో ప్రజలు ఇచ్చిన తీర్పును ఉల్లంఘించి బీఫాం ఇచ్చిన పార్టీలను వదిలి ప్రజాస్వామ్యాన్ని అపహస్యం చేసి పార్టీలు మారే ప్రజా ప్రతినిధులకు ఈ తీర్పు చెంపపెట్టు లాంటిదని.... అభివృద్ధి పేరుతో ఇతర పార్టీలకు వెళ్లడం దుర్మార్గమని, ఇలా పార్టీలు ఫిరాయించే ఎమ్మెల్యేలను మిగిలిన ప్రజాప్రతినిధులపై అనర్హత వేటు వేసి ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలని ఇలాంటి తీర్పులతో సామాన్యులకు సైతం న్యాయస్థానాలపై మరింత నమ్మకం, గౌరవం కలుగుతుందని ఈ తీర్పు చారిత్రక ఘట్టమని అభిప్రాయపడ్డారు. అదేవిధంగా తెలంగాణ స్పీకర్ హైకోర్టు ఇచ్చిన ఆదేశాల ప్రకారం వెంటనే ఫిరాయించిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేసి కోర్టు తీర్పును, ప్రజల తీర్పును గౌరవించాలన్నారు.

## మైనంపల్లి హనుమంతరావు నివాసంలో

# అల్పాహార విందులో పాల్గొన్న మహేష్ కుమార్ గౌడ్

**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 9 (నినాదం న్యూస్) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కొంపల్లి మున్సిపాలిటీ, దూలపల్లి లోని మల్కాజ్గిరి మాజీ ఎమ్మెల్యే మైనాంపల్లి హన్మంత్ రావు నివాసంలో ఏర్పాటు చేసిన అల్పాహార విందులో భంగంగా తెలంగాణ రాష్ట్ర నూతన పీసీసీ అధ్యక్షులు బి. మహేష్ కుమార్ గౌడ్ విచ్చేసిన సందర్భంగా వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి, కుత్బుల్లాపూర్ నియోజక కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి, కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్, మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వజ్రేష్ యాదవ్, ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పరమేశ్వర్ రెడ్డి, టిపిసిసి ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతిరెడ్డి, మాజీ జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ బొంగునూరి ప్రభాకర్ రెడ్డి గారు, ఏ- బ్లాక్ అధ్యక్షులు బండి శ్రీనివాస్ గౌడ్ గారు, బి- బ్లాక్ అధ్యక్షులు బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి గారు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు దమ్మని శ్రవణ్ కుమార్, సిద్దనోళ్ల సంజీవరెడ్డి, ఎన్ ప్రభాకర్ గౌడ్, గద్దం రాజేందర్ రెడ్డి, లక్ష్మారెడ్డి, గణేష్ డివిజన్



నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు, మహిళ కాంగ్రెస్ నాయకులు, ఎస్సి, ఎస్టీ సెల్ నాయకులు, ఎన్ ఎస్ యు ఐ నాయకులు, ఐ ఎన్ టి యు సి నాయకులు పాల్గొన్నారు.

# రాజేంద్రనగర్ పరిధిలోని ప్రేమవతిపేట్ పెద్ద చెరువు కబ్జా నుండి కాపాడాలి

## ఏఐటీయూసీ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి డిమాండ్

**శంషాబాద్ సోమవారం 9 (నినాదం న్యూస్):** రంగారెడ్డి జిల్లా ఏఐటీయూసీ కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి మాట్లాడుతూ రాజేంద్రనగర్ మండల పరిధిలోని ప్రేమావతి పేట్ పెద్ద చెరువు జాతీయ రహదారికి దగ్గరలో ఉన్నది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక టీఆర్ఎస్ ప్రభుత్వం ధరణి తీసుకురావడం జరిగింది అప్పుడు ఉన్నటువంటి అధికారులు ఈ యొక్క చెరువుని ధరణిలో కనిపించకుండా చేయడం సరికాదు, పెద్ద చెరువు సర్వే నెంబర్స్:81, 82,83,84,85,87,88,89,90,239, మొత్తం ఎఫ్ టి ఎల్ లో ఉన్నవి. చెరువుకు ఆనుకొని ఉన్న సర్వే నెంబర్స్: 41,42,43,44,65, 78,86,91,330, లలో 30 మీటర్ల వరకు బఫర్ జోన్ లోకి వస్తాయి. హైడ్రా, ఇరిగేషన్, రెవిన్యూ, మున్సిపల్, అధికారులు మాత్రం చెరువును పట్టించుకోవడం లేదు పక్కనే పెద్ద పెద్ద అపార్ట్మెంట్లు బడా సంస్థ నిర్మాణాలు నిర్వహిస్తున్నారు. 2021వ సంవత్సరంలో అప్పచెరువు తెగి నీళ్లన్నీ ఈ యొక్క చెరువులోకి రావడం జరిగింది. అప్పుడు నిండుకుండలాగా ఉన్న చెరువుని మట్టి పోసి పెద్ద పెద్ద



అపార్ట్మెంట్లు కట్టడానికి నిర్మాణం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ప్రేమావతి పేట్ పెద్ద చెరువు ని సర్వే చేసి ఎఫ్ టి ఎల్ మరియు బఫర్ జోన్ గుర్తించి బఫర్ జోన్ లో కట్టే భవనాలను ఆపాలని ఆయన అధికారులను కోరడం జరిగింది.

# ఘనంగా కాళోజి నారాయణ జయంతి వేడుకలు

**ఆళ్లపల్లి సెప్టెంబర్ 9 నినాదం న్యూస్:** మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయంలో కాళోజీ నారాయణరావు జయంతిని పురస్కరించుకొని వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ శకుంతల, డిప్యూటీ తాసిల్దార్ అనూష, సీనియర్ అసిస్టెంట్ రామ, ఆర్ఐలు రామయ్య, బుల్లిబాబు, జూనియర్ అసిస్టెంట్ వెంకటేష్, శివాజీ, రాము, శ్రీలక్ష్మి, ధరణి ఆపరేటర్ రవి, అటెండర్ దామోదర్, వీఆర్ఏ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.



# డివిజన్ సమస్యలు పరిష్కరించాలి

## కార్పొరేటర్ విజయశాంతి శ్రీనివాసరెడ్డి



**అల్వాల్, సెప్టెంబర్ 7 (నినాదం న్యూస్):** భారీ వర్షాల వల్ల కాలనీలలో రోడ్డు గుంతలమయంతో ప్రజల నడ్డి విడుస్తున్నాయని కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. డివిజన్ సమస్యలపై సోమవారం ప్రజావాణిలో డివిజన్లోని కాలనీలలో రోడ్లు గుంతలు, ప్యాచ్ వర్క్ వెంటనే చేపట్టాలని. స్ట్రీట్ లైట్స్ కొన్ని కాలనీలో వెలగడం లేదని తక్షణ చర్యలు చేపట్టాలని కార్పొరేటర్ కోరారు. శ్రీనివాస్ నగర్ రోడ్డు పనులు చేపట్టాలని ఆమె వినతి పత్రంలో కోరారు. ఈ కార్యక్రమంలో మల్లేష్ గౌడ్, ప్రేమ్, గిరి, సాజిత్ తదితరులు పాల్గొన్నారు

# వినాయకుడి నిమజ్జనానికి పకడ్బందీగా ఏర్పాట్లు పరిశీలించిన అధికారులు



**కొడంగల్, నినాదం:** మరికొన్ని రోజుల్లో జరగబోయే గణేష్ నిమజ్జనం కొరకు పట్టణ సమీపంలోని గొల్లకుంట దగ్గర భారీ ఏర్పాట్లు చేస్తున్న పనులు ముందస్తుగా పూర్తి చేయాలని సిబ్బందికి సూచించారు. ఈ సందర్భంగా కొడంగల్ మండల ప్రభుత్వ అధికారులు సోమవారం స్థలాన్ని పరిశీలించారు.నిమజ్జనం రోజున గొల్లకుంట దగ్గర ఎలాంటి ఆటంకాలు అంతరాయాలు కలుగకుండా ప్రత్యేక చొరవతో ఏర్పాట్లు చేస్తున్నట్లు వారు పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో పట్టణ తహసీల్దార్ బి.విజయ్ కుమార్, సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీధర్ రెడ్డి, సబ్ ఇనిస్పెక్టర్ సత్యనారాయణ, మున్సిపల్ కమిషనర్ బలరాం నాయక్,ఇరిగేషన్ డిఈ, విద్యుత్ ఏఈ, తదితరులు పాల్గొన్నారు.

# ఏకెవిఆర్ డిగ్రీ కళాశాలలో కాలోజీ జయంతి వేడుకలు



**భీమదేవరపల్లి సెప్టెంబర్ 9 (నినాదం న్యూస్):** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూరు లోని ఏకేవీఆర్ జూనియర్ అండ్ డిగ్రీ కాలేజీలో సోమవారం రోజు ప్రజాకవి కాళోజీ నారాయణరావు జయంతి వేడుకలను ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ భూపతి శ్రీకాంత్ మాట్లాడుతూ, నేటి యువత కాలోజీ లాగా సామాజిక స్పృహ కలిగి సామాజిక తప్పిదాల పై ఎప్పటికప్పుడు ఎదురు తిరిగే మనస్తత్వం కలిగి ఉండాలని అన్నారు. కాళోజీ చేసిన రచనలు, చూపిన పోరాట పటిమ నేటికీ ఆదర్శంగా నిలుస్తున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల విద్యార్థులు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, ప్రోగ్రాం ఆఫీసర్లు గుంటి ఓదెలు, ఆర్ సుప్రియ, కళాశాల అధ్యాపక బృందం తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ డిఎలను విడుదల చేసి, పిఆర్‌సిని వెంటనే ప్రకటించాలి



**జగిత్యాల, సెప్టెంబర్ 9 (నినాదం న్యూస్):**
తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ సభ్యత్వ నమోదు లో భాగంగా సోమవారం సారంగాపూర్ మండలంలోని పలు పాఠశాలలను సందర్శిస్తూ, సమస్యలను సేకరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శులు కూరగాయల చంద్రశేఖర్, రాచమల్ల మహేష్ మాట్లాడుతూ ఉద్యోగ ఉపాధ్యాయులకు పెండింగ్ లో ఉన్న డి ఏ లను విడుదల చేస్తూ, పిఆర్సీని వెంటనే ప్రకటించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలోని ప్రతి ప్రాథమిక పాఠశాలకు, తరగతికి ఒక ఉపాధ్యాయుడిని నియమించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అన్ని ప్రాథమిక పాఠశాలలకు పి.ఎస్.హెచ్.ఎం. పోస్టులను మంజూరు చేసి, డీఈడీతో పాటు బీఈడీ అర్హత కలిగిన ఎస్జీటీ ఉపాధ్యాయులకు కూడా పదోన్నతులు కల్పించాలని కోరారు. ఆర్థిక శాఖ వద్ద పెండింగ్లో ఉన్న అన్ని బిల్లులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. సిపిఎస్ విధానం రద్దు చేసి వెంటనే ఓ పి ఎస్ ను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. మోడల్ స్కూల్ ఉపాధ్యాయుల బదిలీలు పూర్తి చేయాలి. 010 ద్వారా వేతనాలు చెల్లించాలని, కేజీబీవీ, యూఆర్ఎస్ ఉపాధ్యాయులు, సిబ్బందికి కనీస మూలవేతనం చెల్లించాలని, మహిళా ఉపాధ్యాయుల మాదిరిగా 27 సెలవులు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సమగ్ర శిక్షా అభియాన్ లో పనిచేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులను అందరిని రెగ్యులర్ చేసి అందరికీ మినిమం టైం స్కేల్స్ ను వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఎయిడెడ్ పాఠశాల లను స్వాధీనం చేసుకొని జీరో వన్ జీరో ద్వారా వేతనాలు చెల్లించాలని కోరారు. 317 జీవో ద్వారా మ్యూచ్ వల్ బదిలీ చేయబడిన ఉపాధ్యాయులకు బదిలీలు చేపట్టాలన్నారు. 317 జీవోలో స్థానికత కోల్పోయిన ఉపాధ్యాయులకు మరియు పెండింగ్ లో ఉన్న 13 జిల్లాల స్పౌజ్ కేటగిరి ఉపాధ్యాయులకు వెంటనే న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇట్టి కార్యక్రమంలో రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యులు గొడుగు రఘుపతి యాదవ్, మండల బాధ్యులు చీర్నేని రాజిరెడ్డి, కొత్త రాము, సిరికొండ వేణు, గుడిసె రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# పోషణ మాసం ఉత్సవాలను సక్సెస్ చేయాలి



**జగిత్యాల, సెప్టెంబర్ 9 (నినాదం న్యూస్):**
పోషణ్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 30 వరకు జిల్లాలో నిర్వహిస్తున్న పోషణ మాసం కార్యక్రమాల్లో ప్రజలందరినీ భాగస్వాములను చేయాలని జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ సూచించారు. నెల రోజుల పాటు నిర్వహించనున్న పోషణ మాసం కార్యక్రమాలపై జిల్లా అధికారులతో సోమవారం సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పోషణ మాసం ఉత్సవాల్లో భాగంగా గర్భిణీలు, బాలింతలు, కిశోర బాలికలు, చిన్నారులు తీసుకోవలసిన పోషకాహారం గురించి వివరించే ప్రదర్శనలు, సమావేశాలు, ర్యాలీలు, మేళా వంటివి ఏర్పాటు చేయాలన్నారు. ఆశ, ఏఎన్ఎం, అంగన్వాడి టీచర్లు గ్రామైక్య సంఘాల సభ్యులు, పంచాయతీ కార్యదర్శులు పోషణ్ మహాలో పాలుపంచుకోవాలని అన్నారు. ఆటలు, కథ నాటకం, బేబీ షో వంటి కార్యక్రమాల ద్వారా పోషకాహారం పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలని కోరారు. జిల్లా సంక్షేమ అధికారి డాక్టర్ బి.నరేష్ మాట్లాడుతూ పిల్లల్లో లోప పోషణ నివారించి పోషణ స్థాయిని పెంపొందించేందుకు ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నిర్దిష్టమైన ప్రణాళిక ద్వారా అంగన్వాడి స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు కార్యక్రమాలు నిర్వహిస్తామని చెప్పారు. పిల్లల పెరుగుదల పర్యవేక్షణ గురించి మొదటి 1000 రోజుల ప్రాముఖ్యతను పిపిటి ద్వారా ప్రదర్శిస్తామన్నారు. అంగన్వాడీలు ప్రాథమిక విద్యా కేంద్రాలుగా ప్రభుత్వం గుర్తించిందని, ఆరేళ్ల లోపు పిల్లలందరినీ అంగన్వాడీలో చేర్పించాలని కోరారు. అనంతరం పోషణ మాసం కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్లు రాంబాబు, గౌతమ్ రెడ్డి, సిడిపిఓలు, సూపర్వైజర్లు పాల్గొన్నారు.

# వినాయక నిమజ్జనం ప్రశాంతంగా నిర్వహించుకోవాలి





## -నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించిన డిసిపి లక్ష్మీనారాయణ

**జమ్మికుంట, సెప్టెంబర్ 9 (నినాదం న్యూస్) :**
గణపతి నవరాత్రి ఉత్సవాల అనంతరం జరుపుకునే నిమజ్జన కార్యక్రమం ప్రశాంతమైన వాతావరణంలో శాంతిభద్రతల మధ్య నిర్వహించుకోవాలని కరీంనగర్ డిసిపి లక్ష్మీనారాయణ తెలిపారు. సోమవారం సాయంత్రం జమ్మికుంట పట్టణంలోని పలు వినాయక మండపాలను సందర్శించి మండప నిర్వహకులకు పలు సూచనలు సలహాలు చేశారు. హుజురాబాద్ ఏసిపి సిహెచ్ శ్రీనివాస్ జి జమ్మికుంట పట్టణ సిఐ వరగంటి రవి ఆధ్వర్యంలో జమ్మికుంట పట్టణంలో వినాయక విగ్రహాలను నిమజ్జనం చేసే నాయిని చెరువును వారు సందర్శించారు. అనంతరం మాట్లాడుతూ నిమజ్జన కార్యక్రమం వీలైనంత త్వరగా పూర్తి చేసుకోవాలని వర్షాకాలం కావడంతో రోడ్లు బురద మయం అవుతాయని భక్తిశ్రద్ధలతో తొమ్మిది రోజులు ప్రత్యేక పూజలు చేసిన గణపతి విగ్రహాలను చివరి రోజు నిమజ్జనం కూడా అంతే భక్తిశ్రద్ధలతో చేసుకోవాలని వారు సూచించారు. ముఖ్యంగా నిర్వాహకులు నిమజ్జనం సమయంలో డీజే సౌండ్ సిస్టం ను వాడకూడదని అందుకు అనుమతి లేదని సూచించారు. మంచి భక్తి పాటలతో గణపతి నిమజ్జనం ప్రశాంతంగా చేసుకోవాలని తెలిపారు. కొంతమంది యువకులు మద్యం సేవించి విగ్రహాల ముందు డ్యాన్సులు చేస్తారని అది మంచి సంస్కృతి కాదని అలాంటి వాటికి యువత దూరంగా ఉండాలని వారు తెలిపారు. అనంతరం పట్టణంలోని పలు వినాయక మండపాలను సందర్శించి స్వామివారిని దర్శించుకున్నారు. జమ్మికుంట మున్సిపల్ కౌన్సిలర్ పొన్నగంటి మల్లయ్య వారికి చిరు సన్మానం చేశారు.

# కమిషనరేట్ కేంద్రంలో ఘనంగా కాళోజి జయంతి వేడుకలు



**కరీంనగర్, సెప్టెంబర్ 9(నినాదం న్యూస్ ):**
కరీంనగర్ కమిషనరేట్ కేంద్రంలో సోమవారంనాడు కాళోజి జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. అడిషనల్ డీసీపీ ఎ లక్ష్మీనారాయణ కాళోజి చిత్రపటానికి పూలమాల, పూలు సమర్పించి నివాళులర్పించారు. అనంతరం ఇతర అధికారులు చిత్రపటానికి పూలు సమర్పించి నివాళులర్పిచారు. ఈ సందర్భంగా అడిషనల్ డీసీపీ మాట్లాడుతూ, కాళోజి నిజాం కు వ్యతిరేకంగా, తెలంగాణ ఏర్పాటు కోసం చేసిన పోరాటాల్లో పాల్గొన్నారని పేర్కొన్నారు. ఆయన గొప్ప ప్రజాకవి అని, పద్మ విభూషణ్ అవార్డు గ్రహీతని తెలిపారు. అంతేకాకుండా కాళోజీ 100వ జయంతి సందర్భంగా ఆయన పుట్టినరోజైన సెప్టెంబరు 9ని తెలంగాణ భాషా దినోత్సవంగా తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిందని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సీ.సీఆర్బి. ఏసీపీ విజయ్ కుమార్, రిజర్వు ఇన్స్పెక్టర్లు రజినీకాంత్ అడ్మిన్ , కుమారస్వామి ఎంటీఓ శ్రీధర్ రెడ్డి వెల్ఫేర్ , మినిస్టీరియల్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# 10న ఘనంగా చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలు

## - వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి వినోద్కుమార్

**మంచిర్యాల టౌన్ సెప్టెంబర్ 09 (నినాదం న్యూస్ ):**
జిల్లాలోని నస్పూర్ గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో ఈ నెల 10వ తేదీన ఉదయం 10.30 గంటలకు వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించడం జరుగుతుందని జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి వినోద్కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ వేడుకలలో అధికారులు, సంఘ నాయకులు, ప్రజలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.

# ఉపకార వేతనాల కోసం దరఖాస్తుల స్వీకరణ

## -జిల్లా సంక్షేమాధికారి స్వరూపారాణి

**మంచిర్యాల టౌన్ సెప్టెంబర్ 09 (నినాదం న్యూస్):**
2024-25 విద్యా సంవత్సరంలో దివ్యాంగ విద్యార్థులు పోస్ట్-మెట్రిక్, టాప్ క్లాస్ ఎడ్యుకేషన్ ఉపకార వేతనాల కొరకు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా సంక్షేమశాఖ అధికారి స్వరూపారాణి ఒక ప్రకటనలో తెలిపారు. మహిళ, శిశు , దివ్యాంగులు, వయోవృద్ధుల సంక్షేమశాఖ ఆధ్వర్యంలో నేషనల్ స్కాలర్ షిప్ ఆన్లైన్ పోర్టల్ ద్వారా నూతన ఉపకార వేతనాలు, రెన్యువల్ కొరకు దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. పోస్ట్-మెట్రిక్ ఉపకార వేతనాల కొరకు ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థులు, టాప్ క్లాస్ ఎడ్యుకేషన్ ఉపకార వేతనాల కొరకు డిగ్రీ, పి.జి. / డిప్లొమా చదువుతున్న విద్యార్థులు అక్టోబర్ 31వ తేదీ లోగా దరఖాస్తు చేసుకోవాలని, ఆన్లైన్లో www.depwd.gov.in https://scholarships.gov.inలలో నిర్ణీత గడువు లోగా దరఖాస్తు చేసుకోవాలని, ఈ అవకాశాన్ని ఆసక్తి, అర్హత గల వారు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

# లక్ష్మీ నగర్ బాధితుల నిరసన

**చేవెళ్ల సెప్టెంబర్ 09 (నినాదం న్యూస్):**
బీజాపూర్ రహదారి విస్తరణలో భాగంగా చేవెళ్లలో నిర్మిస్తున్న బైపాస్ రోడ్డులో ప్లాట్లు కోల్పోతున్న తమకు న్యాయం చేయాలని లక్ష్మీ నగర్ కాలనీ బాధితులు డిమాండ్ చేశారు. 2018లో భూసేకరణ కోసం నోటిఫికేషన్ ఇచ్చినా ఇప్పటి వరకు పరిహారం ఇవ్వలేదని వారు వాపోయారు. ప్లాట్లు కోల్పోతున్న బాధితులంతా ఆదివారం కాలనీలో సమావేశమయ్యారు. కొన్ని నెలలుగా అధికారులు, కార్యాలయాలు చుట్టూ తిరుగుతున్న తమకు న్యాయం జరగడం లేదన్నారు. పైసా పైసా కూడా పెట్టి ప్లాట్లు కొనుగోలు చేశామని.. ప్రభుత్వ పరిహారం కోసం ఏళ్లుగా ఎదురుచూస్తున్నామని తెలిపారు.

# దేశ భవిష్యత్తు నేటి యువత చేతిలోనే ఉంది



**జమ్మికుంట, సెప్టెంబర్ 9 (నినాదం న్యూస్) :** హుజురాబాద్ పట్టణంలోని శ్రీ వాగ్దేవి డిగ్రీ కళాశాలలో కాలోజి నారాయణరావు జయంతి సందర్భంగా మాతృభాష దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా విశ్రాంత అధ్యాపకులు సాహిత్య వేత్త, తత్వవేత్త, కవి, రచయిత ఎస్ వెంకటేశ్వర్లు హాజరయ్యారు. గౌరవ అతిథులుగా హుజురాబాద్ పట్టణ సిఐ తిరుమల్ గౌడ్, ఎస్ఐ యూనిస్ అహ్మద్ అలీ పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని నిర్దేశించి సీఐ తిరుమల గౌడ్ మాట్లాడుతూ యువత పెడదారిన పడకుండా డ్రగ్స్ మాఫియాను అంతం చేయడం కోసం ప్రతి విద్యార్థి ముందడుగు వేయాలన్నారు. చెడు అలవాట్లకు బానిసలు కాకుండా తల్లిదండ్రులు గురువులు చెప్పే మార్గంలో నడుచుకోవాలని సూచించారు. ఆడవాళ్లపై జరిగే అకృత్యాలను ఆపాలంటే కేవలం ఆ మహిళా విద్యార్థుల వల్ల సాధ్యపడుతుందన్నారు. మహిళలు ధైర్యంగా ముందడుగు వేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ సాహిత్య వేత్త ఎస్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ దేశ భాషలందు తెలుగు లెస్స అని, తెలుగు వెలుగులలో అక్షరాల వడివడిలో తెలుగు భాష సాహిత్యంలో చదువులో ప్రతి విద్యార్థి శ్రద్ధ చూపాలని అన్నారు. కవులు, రచయితలు మేధావులు వారి రచనలు చదవడమే కాకుండా వారి ఆలోచన విధానాలను అవలంబించాలని సూచించారు. నేటి విద్యార్థులే రేపటి దేశ పునాదులని, నిక్కచ్చిగా వివరించారు. తల్లిదండ్రుల గొప్పతనం, గురువులకు గొప్పదనం విద్యార్థులకు అలవోకగా అభివర్ణించారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ ఏనుగు మహిపాల్ రెడ్డి, ప్రిన్సిపల్ ప్రవీణ్ రెడ్డి, తెలుగు అధ్యాపకుడు, కవి, గాయకులు మేకల నవీన్ కుమార్, అధ్యాపకులు తిరుపతి, భద్రయ్య, రమేష్, అనిల్, వేణు, వెంకటేష్, స్వామి తోపాటు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో తెలంగాణ భాషా దినోత్సవం




**జమ్మికుంట, సెప్టెంబర్ 9 (నినాదం న్యూస్):** జమ్మికుంట ప్రభుత్వ డిగ్రీ పీజీ కళాశాలలో సోమవారం కళాశాల ప్రిన్సిపాల్ అధ్యక్షతన తెలుగు విభాగం ఆధ్వర్యంలో ఘనంగా తెలంగాణ భాషా దినోత్సవ తేడుకలను నిర్వహించారు. తెలంగాణ ప్రజాకవి స్వర్గీయ కాళోజీ నారాయణరావు జయంతిని పురస్కరించుకొని తెలంగాణ భాషా దినోత్సవం పరిపారు. కళాశాల ఇంఛార్జి ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్. ఓదేల్ కుమార్ మాట్లాడుతూ కాళోజీ నారాయణ రావు తెలంగాణ భాషాభివృద్ధికి, సాహిత్య అభివృద్ధికి చేసిన సేవలను కొనియాడారు. ఒక సిరా చుక్క లక్ష మెదళ్లను కదిలిస్తుందని నారాయణరావు పేర్కొన్నారని ఆయన తెలిపారు. తెలుగు భాషలోని తెలంగాణ భాషా, యాస ఔన్నత్యాన్ని వెలుగులోకి తెచ్చిన గొప్ప ప్రజాకవి కాళోజీ అని అయన గుర్తు చేశారు. తెలంగాణలోని బానిసత్వాన్ని, నిజాం నిరాంకుశత్వాన్ని ఎండగట్టిన గొప్ప కవి నారాయణరావు అని అన్నారు. ఈ సందర్భంగా కాళోజీ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో తెలుగు సహాయ ఆచార్యులు డాక్టర్ .శ్యామల, సహాయ ఆచార్యులు డాక్టర్ రాజేంద్రం డాక్టర్ గణేష్, డాక్టర్ మాధవి, ఉమాకరణ్ రాజకుమార్, కిరణ్ కుమార్, డాక్టర్ రవి, పి. అతివాస్ రెడ్డి, %ూ%. రవిందర్, డాక్టర్ సుష్మా, డాక్బర్ రవి ప్రకాశ్, ప్రశాంత్, అరుణ్ రాజ్, సాయికుమార్ అనూష్ విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# అసత్యపు ఆరోపణలు చేసిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలి



**జమ్మికుంట సెప్టెంబర్ 9 (నినాదం న్యూస్):** జమ్మికుంట మండలంలోని మడిపల్లి గ్రామానికి చెందిన రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్న అధికార పార్టీ మండల కార్యదర్శి పై చర్యలు తీసుకోవాలని మడిపల్లి రైతులు మండల తాసిల్దార్ రమేష్ బాబుకు వినతి పత్రం సమర్పించారు.కాస్రా భూ రికార్డుల కాలం నుండి పట్టాలు కలిగి ఉన్నటువంటి రైతులను ఇబ్బందిలకు గురిచేస్తున్నాడని పట్టా రైతులు ఫిర్యాదులో పేర్కొన్నారు. వివరాల్లోకి వెళితే జమ్మికుంట మండలం మడిపల్లి గ్రామ శివారులో గల పట్టా వ్యవసాయ భూమి సర్వేనెంబర్ 607, 608, 609, 610, 614,615 నెంబర్లు గల భూమి కాస్రా పట్టా భూ రికార్డులన్నీ పట్టాదారుల పేరు కలిగి ఉన్నాయని సర్వేనెంబర్ 606 లో రెండెకరాల 21 గుంటల భూమి మాత్రమే సీకం భూమిగా ఉందని కానీ అధికార కాంగ్రెస్ పార్టీ నాయకుడు మాపై లేనిపోని ఆరోపణలు చేస్తూ పెద్ద చెరువును కబ్జా చేసినట్లు తప్పుడు ఆరోపణలు ప్రభుత్వానికి అందిస్తూ మమ్మల్ని నానా ఇబ్బందులకు గురి చేస్తున్నాడని అధికార పార్టీ మండల కార్యదర్శి అశోక్ అసలు పెద్ద చెరువు సర్వే నెంబర్ 575 లో 35 ఎకరాల 28 గుంటలు శిఖం భూమి అని అతనికి తెలవదా అని వారు పేర్కొన్నారు. మేము సాగు చేస్తున్న భూములపై పెద్ద చెరువు అని పేర్కొనడం రైతులను ఇబ్బంది పెడుతూ ప్రభుత్వ అధికారులను తప్పుదోవ పట్టించడమేనని గత 30 -35 సంవత్సరాల నుండి శిధిలావస్థలో ఉన్న చెరువును వదిలిపెట్టి మా వెనకాల పడడంలో అతని ఆంతర్యం ఏమిటో తెలియదని గతంలో రైతులందరం కలిసి ఎమ్మార్వో ,ఆర్డీవో , కలెక్టర్ ,ఇరిగేషన్ అధికారులకు సమాచారం ఇవ్వడంతో సంబంధిత అధికారులు వచ్చి ఒకటి రెండు సార్లు సర్వే నిర్వహించి అసలు పెద్ద చెరువు 575లో 35 ఎకరాలు 28 గుంటలుగా గుర్తించడం జరిగిందని సంబంధిత ఆధారాలు పేపర్ మ్యాపులు ,సమాచార హక్కు చట్టం ద్వారా స్వీకరించి అట్టి సమాచారాన్ని మా రైతుల ద్వారా తాసిల్దార్ కు సమర్పించడం జరిగిందని తెలిపారు. తప్పుడు ఆరోపణలు చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని రైతులు డిమాండ్ చేశారు .తాసిల్దార్ కు ఫిర్యాదు చేసిన వారిలో బండి వినయ్ , బండి బిక్షపతి , పైతరి రవి , పైతరి శ్రీధర్ , గురుకుల రాజయ్య , దాసరపు మల్లయ్య ఉన్నారు.

# విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో బుగ్గిపాలైన ప్లైవుడ్ హార్డ్వేర్

**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 9 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజుల రామారం డివిజన్ మహాదేవపురం చౌరస్తాలో ఆదివారం తెల్లవారుజామున విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో ప్లైవుడ్ అండ్ హార్డ్వేర్ షాప్ లో అగ్ని ప్రమాదం సంభవించి దుకాణంలోని సామాన్లన్నీ బుగ్గిపాలైనాయి. విషయం తెలుసుకున్న స్థానిక డివిజన్ కార్పొరేటర్ బిజెపి నాయకులు రావుల శేషగిరి, జగద్గిరిగుట్ట సర్కిల్ ఇన్స్పెక్టర్ క్రాంతి కుమార్ లు షార్ట్ సర్క్యూట్ తో కాలిపోయిన దుకాణము ను పరిశీలించి బాధితులను పరామర్శించారు. దుకాణంలో జరిగిన అగ్ని ప్రమాదం కు కారణాలపై ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో మురళీకృష్ణ, జగదీశ్వర్ రెడ్డి, భాస్కర్, నాయకులు పాల్గొన్నారు.

# నిర్లక్ష్యానికి నిలువెత్తు నిదర్శనం ఈ గుంత

## -మిషన్ భగీరథ వాల్ కోసం తవ్విన గుంతతో ప్రజల ఇక్కట్లు



**జమ్మికుంట, సెప్టెంబర్ 9 (నినాదం న్యూస్):** జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని పాత వ్యవసాయ మార్కెట్ సమీపంలో కూరగాయల మార్కెట్ కు వెళ్లే దారిలో మునిసిపాలిటీ మిషన్ భగీరథ పనుల నిమిత్తం గేట్ వాల్ మార్చడానికి గుంత తీశారు. తీసిన గుంత ను అధికారులు నిర్లక్ష్యంగా వదిలేసి పోవడంతో నిత్యం రద్దీగా ఉండే ఈ ప్రాంతం లో ప్రజలు ఇక్కట్లు పడుతున్నారు. తీసిన గుంత పూర్చకపోవడంతో రెండు మూడు రోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగా నీరు మొత్తం రోడ్డుపైన చేరి వాహనదారులు పాదాచారులు వెళ్లడానికి వీలు లేకుండా తయారయింది. ఇప్పటికైనా మిషన్ భగీరథ, మున్సిపల్ కమిషనర్ స్పందించి పాదచారులు వాహనదారులు ఎదుర్కొంటున్న సమస్య ను పరిష్కరించాలని కోరుకుంటున్నారు.

# యూత్ ఫర్ సేవా సహకారంతో నోటుబుక్కులు పంపిణీ



**కొడంగల్ నినాదం న్యూస్:** బొంరాస్ పేట్ మండలం లోని పూర్యనాయక్ తాండలోని ప్రాథమిక పాఠశాలలో సోమవారం యూత్ ఫర్ సేవా సహకారం తో తెలంగాణ విద్యావంతుల వేదిక రాష్ట్ర కార్యదర్శి కె.రవీందర్ గౌడ్ విద్యార్థులకు నోటుబుక్కులు పంపిణీ చేశారు.విద్యార్థులు శ్రద్ధగా చదువుకోవాలని సూచించారు.

# వరద బాధితులకు సహాయం చేద్దాం

## -అంబేద్కర్ సంఘం రాష్ట్ర నాయకులు చేప్యాల ప్రకాష్



**భీమదేవరపల్లి సెప్టెంబర్ 9 (నినాదం న్యూస్):** గత 15 రోజులుగా కురుస్తున్న అకాల వర్షాలకు రాష్ట్రంలో అనేక ప్రాంతాలు అతలాకుతలం అయినాయి అని అంబేద్కర్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చెప్యాల ప్రకాష్ ప్రకటనలో తెలిపారు. వర్షాల కారణంగా సర్వస్వం కోల్పోయిన వారికి పార్టీలకు అతీతంగా ముందుకు వచ్చి ఆర్థిక సహాయం చేయాలని పిలుపునిచ్చారు. ఈ అకాల వర్షాల కారణంగా అనేకమంది ప్రాణాలు కోల్పోగా వేల సంఖ్యలో కుటుంబాలు రోడ్డున పడ్డాయి. అలాంటి వారిని మానవత దృక్పథంతో స్వచ్ఛంద సంస్థలు , ప్రజా సంఘాలు,కుల సంఘాలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి సహాయం చేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా లక్షల ఎకరాల్లో పంటలు నీట మునగగా ప్రభుత్వం నీట మునిగిన పంటలను గుర్తించి సరైన నష్టపరిహారం రైతులకు అందించాలని అన్నారు.

# నూతనంగా నియమితులైన కమిషనర్ సౌజన్యను శాలువాతో సత్కరించిన కొలను శ్రీనివాసరెడ్డి

**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 9 (నినాదం న్యూస్) :** నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి, ఎన్.ఎం.సి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి నవీన్ లు నూతనంగా కమిషనర్ గా బాధ్యతలు స్వీకరించిన సౌజన్య ను మర్యాదపూర్వకంగా కలిసి స్వాగతం పలుకుతూ పూల గుచ్ఛం అందజేసి శాలువాతో సత్కరించి అభినందనలు తెలఫారు. పంగా శ్రీనివాసరావు , రఫియా బేగం,వీరబాబు గౌడ్, అరవింద్ నాయుడు పాల్గొన్నారు.

## నూతనంగా నియమితులైన కమిషనర్ సౌజన్యను

# శాలువాతో సత్కరించిన కొలను శ్రీనివాసరెడ్డి



**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 9 (నినాదం న్యూస్):** నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి, ఎన్.ఎం.సి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి నవీన్ లు నూతనంగా కమిషనర్ గా బాధ్యతలు స్వీకరించిన సౌజన్య ను మర్యాదపూర్వకంగా కలిసి స్వాగతం పలుకుతూ పూల గుచ్ఛం అందజేసి శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంగా శ్రీనివాసరావు , రఫియా బేగం,వీరబాబు గౌడ్, అరవింద్ నాయుడు, మధుసూదన్ రెడ్డి, ఏనుగుల మధుసూదన్ రెడ్డి, సామ్రాజ్యలక్ష్మి, కృష్ణంరాజు, లింగాల గంగాధర్, మామిళ్ళపల్లి శ్రీనివాస్ , వరగాని వాసు,కుమార్ యాదవ్, టేకుల ప్రవీణ్,శైలం యాదవ్,మల్లికార్జున్, మౌలెశ్వరరావు,రామచంద్రనాయక్,బాలకృష్ణ, ఈశ్వరమ్మ , రమ, నగీన, ఎర్రోళ్ల విష్ణు, మహేందర్, సన్నీ విజయ్ కుమార్, దేవా, తులసీదాస్, రవీందర్, రమేష్, గోలి శ్రీనివాస్, ప్రశాంత్ రెడ్డి, నారాయణరెడ్డి, ఆదిరెడ్డి, బిక్షన్ షా, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# జర జాగ్రత్త గురు... ఈ మూలమలుపు చాలా ప్రమాదం...

**- కోదాడ -అనంతగిరి రహదారి మార్గమధ్యంలోని లింగమంతుల ఆలయం వద్ద రహదారిపై నీరు నిల్వ..**

**- నిత్యం వందలకొద్దీ వాహనాల ప్రయాణం - వర్షం పడితే మూల మలుపు వద్ద ప్రమాదకరంగా మారుతున్న రహదారి**

**- చలనం లేని అధికారులు.. ప్రాణాలు పోతే కానీ పట్టించుకుంటారా అంటూ ప్రశ్నిస్తున్న ప్రజలు...**

**కోదాడ, సెప్టెంబర్ 9 (నినాదం న్యూస్):** ప్రమాదం జరిగి ప్రాణాలు పోతే కానీ కానీ అధికారులు పట్టించుకుంటారేమో... అప్పటి వరకు మాకెందుకులే అని చూసి చూడనట్లుగా వదిలేస్తారేమో ... ఇది వాహన దారులు, గ్రామీణ ప్రాంత ప్రజల నుండి వినిపిస్తున్న మాట... ప్రమాదకరంగా రహదారి మూలమలుపు వద్ద నీరు నిల్వ ఉన్న, రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఏర్పడుతున్న, ప్రమాదాలు తరచూ సంభవిస్తున్న, అధికారులు పట్టించుకోకపోవడంపై ప్రజలు పెదవి విరుస్తున్నారు. కోదాడ నుండి అనంతగిరి మండల కేంద్రానికి... అనంతగిరి మండల కేంద్రం నుండి కోదాడ పట్టణానికి వెళ్లేందుకు ఏర్పాటుచేసిన రహదారి మూలములకు ప్రమాదకరంగా మారింది. ఈ



రహదారి మార్గమధ్యంలో గల బోడిగుట్ట పైన ఇటీవల నిర్మించిన లింగమంతుల స్వామి ఆలయం ఎదురుగా ఉన్న రహదారి వద్ద నిత్యం నీరు నిల్వ ఉంటున్నాయి. దీంతో కోదాడ నుండి అనంతగిరి వైపు వెళ్లే వాహనాలు అనంతగిరి నుండి కోదాడకు వెళ్లే వాహనాలు నీరు నిల్వ ఉండడంతో రహదారి అంచున ప్రయాణం చేస్తున్నారు. దీంతో తరచూ ప్రమాదాలు సంభవిస్తున్నాయి. ప్రస్తుతానికి కేవలం ప్రమాదాలు మాత్రమే సంభవించడం ప్రాణా నష్టం లేకపోవడంతో ప్రజల ఊపిరి పీల్చుకుంటున్నారు. వర్షం పడితే ఇక్కడ తప్పనిసరిగా నీరు నిలవ ఉంటుంది. ఈ రహదారి గుండానే నిత్యం నియోజకవర్గ స్థాయి అధికారులు మండల స్థాయి అధికారులు సైతం ప్రయాణిస్తున్నారు. మరి ఇంత ప్రమాదకరంగా ఉన్న అధికారులలో చలనం లేకపోవడం శోచనీయం... చూడాల మరి ఇప్పటికైనా అధికారులు స్పందించి నీరు నిల్వ ఉండకుండా తగిన చర్యలు తీసుకుంటారో... లేదా ఎప్పట్లాగానే చూసి చూడనట్లుగా వదిలేస్తారో..

# దాతృత్వాన్ని చాటుకున్న మరిపెడ డివిజన్ ఫర్టిలైజర్స్ అసోసియేషన్

**- ఉల్లేపల్లి వరద బాధితులకు నిత్యవసర సరుకుల పంపిణీ - నష్టం జరగడం చాలా బాధాకరం**

**- ఏడిఏ విజయ్ చంద్ర, ఏవో వీరా సింగ్**

**డోర్నకల్ /మరిపెడ సెప్టెంబర్ 09(నినాదం న్యూస్):** ఆకేరు వాగు వరద ముంపుకు గురైన మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలంలోని ఉల్లేపల్లి గ్రామానికి మరిపెడ డివిజన్ ఫర్టిలైజర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిత్యవసర సరుకు లను అగ్రికల్చర్ డెవలప్మెంట్ ఆఫీసర్ విజయ్ చంద్ర, మరిపెడ ఏవో వీరాసింగ్ చేతుల మీదుగా వరద బాధితులకు పంపిణీ చేయడం జరిగింది.

**ఉల్లేపల్లి గ్రామానికి నష్టం జరగడం చాలా బాధాకరం : మరిపెడ ఫర్టిలైజర్స్ అసోసియేషన్ అధ్యక్షులు కాలం శ్రీనివాసరెడ్డి**

గత వారం రోజుల క్రితం కురిసిన వర్షానికి ఆకేరు వాగు కోపానికి ఉల్లేపల్లి గ్రామం భారీగా నష్టపోవడం చాలా బాధాకరమైన విషయమని మరిపెడ ఫర్టిలైజర్ అసోసియేషన్ అధ్యక్షులు కాలం శ్రీనివాసరెడ్డి అన్నారు.ఉల్లేపల్లి గ్రామంతో ప్రత్యక్షంగా,పరోక్షంగా మాకు సత్సంబంధాలు ఉన్నాయి కావున జరిగిన నష్టాన్ని ఎంతో బాధపడ్డామని,నష్టాన్ని పూడ్చకపోయినా మా వంతు సహాయంగా నిత్యవసర సరుకులను అందజేస్తున్నామన్నారు.భవిష్యత్తులో ఏదైనా సహాయ సహకారాలు చేయడానికి ఎల్లప్పుడూ కూడా ముందు ఉంటామన్నారు.ఈ కార్యక్రమానికి సహకరించిన ఫర్టిలైజర్ షాప్ యజమానులకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలుపుకుంటున్నారు.



**భయం గుప్పెట్లో ప్రాణాలు నిలుపుకున్న ఉల్లేపల్లి గ్రామస్తులు : ఏడిఏ అధికారి విజయ్ చంద్ర**

కురిసిన అకాల వర్షానికి ఆకేరు వాగు ఉద్రిక్తికి మరిపెడ మండలంలోని ఉల్లేపల్లి గ్రామానికి తీవ్ర నష్టం జరిగిందని ఏ డి ఏ విజయ్ చంద్ర అన్నారు.గ్రామ ప్రజలకు జరిగిన నష్టం ఎక్కువగా ఉందని కానీ మా ఉడుత భక్తి సహాయంగా మరిపెడ డివిజన్ ఫర్టిలైజర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిత్యవసర సరుకులు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు.జరిగిన నష్టాన్ని తిరిగి సంపాదించు కునే సహనాన్ని దేవుడు తప్పకుండా ప్రసాదించాలని కోరుకుంటున్నానన్నారు. ఈ కార్యక్రమంలో ఫర్టిలైజర్ అసోసియేషన్ అధ్యక్షులు కాలం శ్రీనివాస్ రెడ్డి, కార్యదర్శి హరీష్, ఆనేపురం స్టేజి తండా ఫర్టిలైజర్ డీలర్ గుగులోత్ రెడ్డి, భూక్యా గోపి కృష్ణ, రమేష్, మరిపెడ, దంతాలపల్లి, తొర్రూర్ ఫర్టిలైజర్ షాప్ యజమానులు ఇంకా తదితరులు పాల్గొన్నారు.




# వరద బాధితులకు సహాయం చేద్దాం

**అంబేద్కర్ సంఘం రాష్ట్ర నాయకులు చేప్యాల ప్రకాష్**



**భీమదేవరపల్లి సెప్టెంబర్ 9 (నినాదం న్యూస్):** గత 15 రోజులుగా కురుస్తున్న అకాల వర్షాలకు రాష్ట్రంలో అనేక ప్రాంతాలు అతలాకుతలం అయి నాయి అని అంబేద్కర్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చేప్యాల ప్రకాష్ ప్రకటనలో తెలిపారు. వర్షాల కారణంగా సర్వస్వం కోల్పోయిన వారికి పార్టీలకు అతీతంగా ముందుకు వచ్చి ఆర్థిక సహాయం చేయాలని పిలుపు నిచ్చారు. ఈ అకాల వర్షాల కారణంగా అనేకమంది ప్రాణాలు కోల్పోగా వేల సంఖ్యలో కుటుంబాలు రోడ్డున పడ్డాయి. అలాంటి వారిని మానవత దృక్పథంతో స్వచ్ఛంద సంస్థలు , ప్రజా సంఘాలు,కుల సంఘాలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి సహాయం చేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర వ్యాప్తంగా లక్షల ఎకరాల్లో పంటలు నీట మునగగా ప్రభుత్వం నీట మునిగిన పంటలను గుర్తించి సరైన నష్టపరిహారం రైతులకు అందించాలని అన్నారు.

## కుక్క కాటు స్వరవిహారం

**ఆళ్లపల్లి సెప్టెంబర్ 9 నినాదం న్యూస్:** మండల ప్రజలు కుక్కల స్వర విహారం కు భయందోళన చెందుతున్నారు. వివరాల్లోకి వెళితే ముత్తాపురం గ్రామానికి చెందిన పూసం బాబు వ్యవసాయ పనుల నిమిత్తం వెళ్ళినప్పుడు కుక్క కాటు గురైన నాడు. రాయపాడు గ్రామానికి చెందిన గొగ్గెల అనూష తన ఇంటి దగ్గర రోజువారీగా పనులు చేస్తుండగా కుక్క కాటు వేయడంతో వెంటనే హుటాహుటిన స్థానిక పిహెచ్సి కేంద్రం కు వచ్చి ప్రథమ చికిత్స చేయించుకున్నారు.

## పి.ఏ.సి చైర్మన్‌గా అరేకపూడి గాంధీ నియామకం



**శేరిలింగంపల్లి సెప్టెంబర్ 9 (నినాదం న్యూస్)** ప్రతినిధి శేరిలింగంపల్లి శాసనసభ్యులు అరేకపూడి గాంధీ పి.ఏ.సి చైర్మన్ గా నియమితులైన సందర్భంగా 124 డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్, శేరిలింగంపల్లి డివిజన్ కార్పొరేటర్ రాగం నాగేందర్ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియచేయడం జరిగింది. కార్యక్రమంలో మాదాపూర్ శ్రీనివాస్, సమ్మారెడ్డి, శివరాజ్ గౌడ్, కాశినాథ్ యాదవ్, చంద్రకాంత్, పోశెట్టిగౌడ్, మంజుల, సంతోష్ బిరాదర్ తదితరులు పాల్గొన్నారు.

## సొంత నిధులతో గుంతలు పూడ్చిన 'హెల్పింగ్ గ్రూప్'



**చేవెళ్ళ,సెప్టెంబర్ 09 (నినాదం న్యూస్):** గత వారం రోజుల నుండి ఎడతెరిపి లేకుండా వర్షాలు కురవడంతో బీజపూర్ హై వే చిటంపల్లి గేట్ నుండి మిర్జాగూడ గేట్ మధ్యలో రోడ్డు ప్రమాదకరంగా మారడంతో ప్రమాదాలు జరుగుతున్నాయని గమనించిన చేవెళ్ల మండల పరిధిలోని ఆలూరు గ్రామ 'హెల్పింగ్ గ్రూప్' సభ్యులు ముందుకు వచ్చి తమ సొంత నిధులతో చిటంపల్లి గేట్ నుండి మీర్జాగూడ వరకు గుంతలను పుడ్చడం జరిగింది. మర్చిపోనికి పూనుకున్న ఆ యువకులను పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఫ్రెండ్స్ హెల్పింగ్ గ్రూప్ యువకులు శేఖర్, చిన్న, చించలం రాజు, తలారి రమేష్, నాని, మొక్రమ్ రాజు, శ్రీకాంత్, నవీన్, మహేష్, దప్పు రాజు, టీచర్ రాజు, శేఖర్, రాహుల్, ప్రశాంత్, పృథ్వీరాజ్ లు ఉన్నారు.